
# చేదు చక్కెర

కె. రామలక్ష్మి

శాంతతో స్నేహం నన్ను మేజిస్ట్రేట్ కోర్టు వెంట తిరిగేలా చేయడంలో ఆశ్చర్యం లేదు. ఆవిడగారు ప్రాక్టీసు చేసేది క్రిమినల్ సైడు! కొందరు లాయర్లు మేజిస్ట్రేటు కోర్టుకి వెళ్ళడం నామోషి అని దాన్నిక్కడితో ఆపక హైకోర్టుకి లాగిస్తారు–అక్కడ తాము వాదించినట్టూ వుంటుంది, క్లయింటుకు గెలిచినట్టూ వుంటుందని. కాని శాంత ఫిలాసఫీ వేరు. మొగ్గతోనే తుంచేస్తే పోయేదాన్ని పెంచడం దండగ అంటుంది.

అందుకే ఆడ లాయర్లు కాస్త జంకే ఈ కోర్టు వెంట చాలా ధైర్యంగా తిరిగేస్తూ వుంటుంది. చాలా మంది అంటూ వుంటారు మర్యాదస్తులు రావలసిన చోటు కాదిది అని. కాని శాంత అభిప్రాయం వేరు. కోర్టు కంటూ ఎక్కాక గెలుపూ ఓటమీ ప్రధానంగాని మిగిలిన సిల్లీ భేషజాలు కావు అంటుంది.


అందులోకి శాంత ఉండేది లోన్ స్క్వేర్. ప్రపంచంలో ప్రతి క్షణం ఓ కొత్త జీవి పుట్టుకొస్తుంది అన్నట్టు- ఇక్కడ ప్రతి ఐదు నిమిషాలకేనా ఓ దెబ్బలాట సహజాతి సహజం. అంతా కూలీ వాళ్ళు. రిక్షావాళ్ళు. లారీలవాళ్ళు. బళ్ళులాగే వాళ్ళు. ఇనపరేకులు. కాగితం పువ్వుల్లాగా మోసేస్తూ వుంటారు. ధనాధన్ లారీల్లోంచి కిందికి. గోడౌనులలో నుంచి లారీలలోకి పడేస్తూంటారు. జనానికి ఆ మోత కర్ణకఠోరంగా వున్నా వాళ్ళకి వినిపిస్తున్నట్టే వుండదు. ఈ గోల చాలదా అన్నట్టు రకరకాల సరుకుల అమ్మకాల కేకలు చెవులు చిల్లులు పడేలాగా వినిపిస్తూ వుంటాయి. నిజానికిలాంటి చోట్ల దెబ్బలు తగలడాలూ, చేతులూ కాళ్ళూ విరగడాలూ సర్వసామాన్యంగా వుండాలనిపిస్తుంది మనకి. కాని అవేం ఎక్కువ వుండవు అంటుంది శాంత. శాంతది పేరుకి తగ్గ స్వభావం. దేనికీ రెచ్చిపోదు. ప్రతిదీ నిదానంగా ఆలోచించి చేస్తుంది. అందుకే అక్కడి కూలీ నాలీ చేసుకునే జనానికి. అక్కడి పూరి గుడిసెల్లో చెలరేగే దుమారాలకి శాంత ఒక ఆనకట్టగా మారిపోయింది. నాకు ఆశ్చర్యం ఒక్కటే. కాళ్ళూ చేతులూ విరుచుకుని 'వాడు వాడి మీద పడేశాడు. కాలు విరిగిందనో యీ లారీ ఆసామీ డబ్బిచ్చుకోవాలనో- పోలీసుల దగ్గరికి పోవడం కోర్టుకి లాగడం జరగదట. సాయంత్రం పూట చేసిన శ్రమ మరిచిపోవడానికి వేడినీళ్ళస్నానం చేసి, కూడు తిని పడుకోడం కాదు. రోడు వార వాళ్ళ పొయ్యిమీద కుండలో నీళ్ళతో పాటు మరిగిపోతున్న గుండెలతో ఆడది పెట్టే శాపనార్థాలు విని విని యిక వూరుకోలేక 'ఏంటే కూస్తున్నావు?' అంటూ వాడు గంటించటంతో రభస ప్రారంభం అయి అది చిలికిచిలికి గాలివానగా మారి చేతికి దొరికిన కర్రా, కత్తీ, పక్క బంకు కొట్ల మీదపడి చేతి కందిన సోడా బుడ్డీ దాకా ఎదిగి- అదొక మురికిపేట యుద్ధంగా క్షణాలమీద మారిపోతుంది. ఏ కొట్టు వాడో పేరు చెప్పకోకుండా పోలీసులకి చెప్పడం. వాళ్ళు సద్దుమణుగుతున్న సమయానికి లారీలలో దిగడం. దొరికిన వాళ్ళనంతా ఎక్కించుకు పోవడం జరిగిపోతుంది. అదిగో అప్పుడు అక్కడ శాంత అవసరం. ఇంత దెబ్బలాటకి దారి తీసిన ఏ ఆదెమ్మ సాధింపో ఆ ఆదెమ్మ శాంత కాళ్ళమీదపడి 'తప్పయి పోనాదమ్మగారూ నా మామని విడిపించండి' అంటూ వెంటపడుతుంది. బడుగు జీవుల ప్రాధేయంపుతో ఒక విచిత్రమైన అమాయికత్వం మనుషులని కదిలించివేస్తుంది అంటుంది శాంత. ఆది మధ్యతరగతి మనిషి లాగా డబ్బు ఎంతైనా పరవాలేదు పరువు పోకుండా కాపాడండి అని ఏడవదు.



గొప్పజీవిలాగా ఎలాగేనా మాఫీ చేయించేయండి. డబ్బుకి వెనక చూడొద్దు. అది గుంభనగా ప్రాకులాడడు జరిగింది తప్పు. మామ నెలాగేనా బయటకు తెచ్చుకోవాలన్నదే ధ్యేయం. వాళ్ళకి పరువు మర్యాద సంఘం నీతి పట్ల కంటే- కావలసిన మనిషి చాలా ముఖ్యం. వాళ్ళలో మనిషి కోసం మనిషి చస్తారు. బ్రతుకుతారు.

అలాంటి సందర్భంలో కాంత వెంటబడి మేజిస్ట్రేటుకోర్టులో పడిగాపులు పడి జరిగే విషయాలు చూస్తూండడం రచయితగా, ఓ ఎడ్యుకేషన్‌గా వుంటాయి నాకు. సమానత్వం ప్రాతిపదిక ఇక్కడే పడి ఇక్కడే అమలు జరిగిపోతూ వుంటుంది అనిపిస్తుందినాకు.సాధారణంగా సినిమాలలో కోర్టులు చూసి చూసి అక్కడ కామెడీ సీన్లనీ. సామాజిక విప్లవ దృక్పధాల మధ్య వాగ్యుద్ధాలనీ వూహించుకొని-చాలా ఉత్సాహంతో కాంత వెంటపడి పోయేదాన్ని. కాని సినిమాలలో కోర్టు సీనులకీ వాస్తవంలో వాటికీ అస్సలు పోలికేలేదని మొదటిసారే తెలిసిపోయింది! పైగా తప్పుచేసినట్టు ఒప్పేసుకుంటే ఇక్కడ దండన కూడా తక్కువ పడుతుంది. లాయర్లు తమతమ క్లయింట్లకి అదే చెప్తూవుంటారు. ఒప్పేసుకో ఐదో పదో ఫైను వేస్తారు. కట్టేస్తే సరిపోతుంది. అయ్యోబాబో. నేను చేయలేదండి అన్నాననుకోండి-అలా అంటున్నంతసేపు ఫైను పెరిగిపోతూనే వుంటుంది. నిజం నమ్మితే నమ్మండి లేకపోతే లేదు. న్యూసెన్సు కేసులన్నీ యిలాగే నిముషాల మీద ముగిసిపోతాయి. లైటు లేకుండా వెళ్ళావా? అడిగాడనుకోండి "లేదండి చేతిలో" అంటాడనుకోండి. ఇక అతని మాట పూర్తి కాకుండానే ఐదు రూపాయలు అనేశారు మేజిస్ట్రేటుగారు. వాడెవడో నాలాంటి వెర్రి బాగులవాడు లావుంది. 'నేను లైటు తోనే....' అన్నాను. పది రూపాయలు అన్నాడు. శాస్త్ర గ్రహింపు వచ్చివక్కకి తప్పుకున్నారు సైకిలు లైటు పెద్ద మనిషి ఇలాగే చెకచెక ముగిసిపోతున్నాయి. ఇంకా ఇక్కడ న్యాయ నిర్ణయం జెట్ స్పీడులో జరుగుతోంది అన్నాను నెమ్మదిగా. ఉష్ అంది కాంత.

ఇంతకీ ఈ మురికిపేట వాడి కోసం కోర్టు కొస్తూ 'చాలా లేటవుతుంది. తోడురా' అంటూ నన్ను బయలుదేర తీసింది కాంత.



అప్పటికే పదకొండు గంటలైందేమో కోర్టులో జనం రైల్వే స్టేషనలో లాగా వున్నారు. నిజమే ఇంత మంది ఇన్నేసి పెద్దా చిన్నా తప్పులు చేయకపోతే ఇంత మంది లాయర్లు బ్రతికేదెలా అనిపించింది నాకు. నేను పదిహేడో కోర్టులోకి దూరపడ్డాను. ఉన్న ఒక్క బెంచీ మీదా ఆడా మగా ఓ పదిహేనుగురు కూర్చున్నారు, గది అంతా రకరకాల మంది నిలబడి మాట్లాడుకొంటున్నారు, అందరి ముఖాల మీదా ఆరాటం.

ఒకరిద్దరు తమ లాయర్లకోసం లేచారు బెంచి మీద నుంచి. బ్రతుకు జీవుడా అని కాస్త కూలబడ్డాను. నా పక్కనే ఓ బూబమ్మ వుంది. ఏం కేసు? అడిగింది. 'ఏం లేదు చూడ్డానికి వచ్చా'నన్నాను.నమ్మలేక పోయిందామె. ఆమె భర్త పోయినప్పటినుంచి మరిది ఇలా కోర్టు వెంట తిప్పుతూనే వున్నాట్ట యింటి తగాయిదాలో. ఏదో కష్టం సుఖం చెప్పుకోవడం ప్రారంభించింది. 'అదిగో ఆమెని వ్యభిచారానికి పట్టుకున్నారుట. చూశారా ముఖంలో చిన్నమెత్తు కూడా లేదు సిగ్గు' అని కొంచెం దూరంలో కూర్చుని వున్న ఓ అమ్మాయిని చూపెట్టింది. నేను మాట్లాడేలోపల ఏదో మంత్రదండం తిప్పినట్లు నిశ్శబ్దంఅయిపోయిందిఅక్కడ

నా పక్కగా వచ్చి ఓ పద్దెనిమిది దాటని కుర్రాడు కూర్చున్నాడు. నాకు కుతూహలం వచ్చి "ఏం కేసు" అడిగాను, 'లైటింగ్‌కి పట్టుకున్నారండీ, నిజానికి మేం ఏం చెయ్య లేదు, అన్నాడు బాధగా. 'అంతే' అన్నా. కుర్రాళ్ళు ఏధో చేసే వుంటారనిపించింది నాకు.

ఇంతట్లో అతనికి పిలుపొచ్చింది. లేచి చాలా నమ్రతగా చేతులు కట్టుకొని నిలబడ్డాడు. 'కాఫీ హోటల్ దగ్గర అల్లరి చేసిన వారిలో వున్నావు కదూ?, అడిగాడు.

తలూపాడు కుర్రాడు-నూరు రూపాయలు. నూరు మాట్లాడక వచ్చి కూర్చున్నాడు మళ్ళీ నా పక్కనే. అతని కేసి వింతగా చూశాను. 'ఏం-ఏమీ చేయలేదని చెప్ప లేక పోయినా' అడిగాను. 'మా లాయరు ఏం మాట్లాడదన్నారు' అన్నాడు. 'మరి కట్టేసి వెళ్ళిపోనా?' 'అడిగావా.' 'లేదండీ ఇంకా నల్గురు వున్నారు. అంతా కలసి పోతాం' అన్నాడు.

'అసలు ఏం జరిగిం దేమిటి' అడిగాను. ముఖాన పట్టిన చెమట తుడుచు కొంటూ 'ఏం లేదండీ మేం ఐదుగురం కలసి కాఫీ తాగడానికి ఆ చిన్నహోటల్‌కి వెళ్ళాం. పంచదార లేకుండా ఇచ్చాడు. పిలిచి పంచదార వేయి' అని అడిగితే 'షాపులోంచి తెచ్చుకోండి' అన్నాడు. మామూలుగా అయితే కాలేజీ కుర్రాళ్ళ లాగా వాడిని తన్ని కాస్త రాళ్ళు రువ్వి దార్నేపోయే బస్సుల్ని ఆపి హంగామా చేసే వాళ్ళమే. కాని అంత ఓపికా, టైము లేకపోయింది. అంచేత సరదాగా కాఫీలు తాగేసి బిల్లు యిస్తే 'డబ్బు బ్యాంకులోంచి తీసుకో' అని బయటపడబోయాము. అంతే— మా మీదపడి మా జుట్లు పీకి చొక్కాలు చింపి పోలీసుని పిలిచాడా హోటలు వాడు. వాడికీ పోలీసు బామ్మరిది కేసుఅనుకొంటా:.వాడు కేసు రాసేశాడు- కుర్చీలు,కప్పులు, గ్లాసులు విసరి అల్లరి చేసి నష్టం కల్గించామని.ఈరోజు రావడం ఐదోసారి ప్రతిసారి రావడంకేసు పిలవక పోవడం. ఈసారేం చేశారో వస్తుంది అన్నారు చూశారుగా అన్నాడు బిక్క ముఖం వేసుకొని ఆకుర్రాడు. నేనింకా చేదు చక్కెరలో నిమగ్నమై వున్నాను. 'రా పోదాం' అంటూశాంత కోటు తీసేస్తూ వచ్చింది. ఏమైంది? అరె వినలేదే అన్న బాధ ధ్వనిస్తూ అడిగాను. ఏముందీ పదేసి రూపాయలు వేశాడు. కట్టేశారు అంది శాంత.ఎంత మందికి! అడిగాను ఓ పాతిక మందికి అంది.అంతా కట్టేశారా అడిగాను. ఆ యింకో పాతిక మందికి కావలసినా కట్టేస్తారు వాళ్ళు. యిక్కడ నుంచి బయట పడడం ప్రధానంగాని! రా' అంది శాంత. వెళ్ళొస్తానని లేచాను.

కార్లో కూర్చొన్నాక అడిగింది: 'ఏమిటే వెళ్ళొస్తానని చెప్పేంత విశేషం' అంది కాగితాలు సర్దుకుని రాక్కులో పెట్టు

## సూర్యుడే సంకేతం

చూడడం తెలిస్తే సూర్యుడే సంకేతం
ప్రకృతి దృశ్యమయ భాషనీ సాగర జల ఘోషనీ
వినగల నేత్రం కవిత్వం నిర్భయత్వమే కవిత్వం
చూడడం తెలిస్తే సూర్యుడే నేత్రం

తన కాలాన కవిత్వాల్లో ప్రకృతి సంకేతాలు
పద చిత్రాల్లోకి అనువదిస్తుంది ప్రతి తరం
ఆదిమ మానవుడికి సూర్యుడు దేవుడు
అతనింకా మన రక్తంలో నడుస్తున్నాడు
నిన్నటి తరానికి ఉదయ సూర్యబింబం
ప్రకృతి కాంత నుదిటిపై తిలకం
భగభగ మంటల జటధారి సూర్యగోళం
ప్రభాత అభ్యుదయ కేతనం భిన్నభిన్న సంకేతాల కేంద్రం

నా తరం విముక్త కవిత్వాల్లో ఉదయం
ప్రజా రక్షక ముఖ రాక్షస శక్తులు ప్రతి రాత్రీ
మానవత్వంపై జరిపే సామూహిక మానభంగం
ఉదయ గగనంలో రక్తం చిందుతూ ఎగసే సూర్యవ్రణం
సమతా స్వప్నం ఇంకా ఉదయించని ఉదయం
రిక్త హస్తమే శ్రమించే మానవత్వం రక్త వస్త్రమే పేదల ఆశల ఆకాశం

నా తరం విముక్త కవిత్వాల్లో కదంతొక్కే పోరాట కెరటాల సముద్రం
హోరులోంచి లేచే ప్రతి గాయపడిన ఉషస్సు
సంఘర్షణ పేరిట చంపబడిన యువత శిరస్సు

ఆపండి యింక చరిత్ర బలి వేదికపై అమాయిక త్యాగాల తపస్సు
ఎంత నడిచినా తరగని దారిలో ఎంత రక్తం చిందినా రంగుమారని జీవితంలో
విషం పీచే వ్యవస్థలో సమస్తం స్థంభించిన సంధ్యలో
త్యాగాలే యుద్ధ వ్యూహం కారాదు నేస్తం

గాయపడిన ఉదయం గర్జించాలి
అరిగిపోయిన సిద్ధాంతాయుధాలు వొదిలి శత్రుమృత్యురహస్యం
ఎక్కడుందో గమనించాలి

శిరసెత్తి సరిగా చూడు సూర్యుడి సంకేతం
అనుసరిస్తే సూర్యుడే మార్గం ఆచరిస్తే సూర్యుడే సిద్ధాంతం
రెప్పవిప్పి చూడు సృష్టి స్థితి లయాకేంద్రం సూర్యుడు
ఏక కాలంలో ధ్వంసం చేస్తున్నాడు సృష్టిస్తున్నాడు
చావవలసినదాన్ని చంపుతున్నాడు జీవనాన్ని సృష్టిస్తున్నాడు
చూడడం తెలిస్తే సూర్యుడే సంకేతం

ఒక చేత్తో ఈ దానవ వ్యవస్థను ధ్వంసంచేస్తూ
మరో చేతో మానవ వ్యవస్థను సృష్టించడమే విప్లవం
అప్పుడే సంపద సృష్టించే వాడు
నిజమైన సూర్యుడిగా జీవితంపై ఉదయిస్తాడు.

—నగ్నముని—

కుంటూ నవ్వేశాన్నేను. 'చక్కెర చాలా బిట్టర్‌గా వుంటుందని ఆ కుర్రాడి వల్ల తెలుసుకున్నాను' అంటూ అతగాడి రెయిటింగ్ కేసు బనాయింపు గురించి వివరించాను. "నయం కాస్త తెలివైన ఘటం. మాటవిని తలూపాడు సరసరిపోయింది" అంది. లేకపోతే- ఆశ్చర్యంగా అడిగాను 'ముందు పదిహేను రోజులు రిమాండూ. తరవాత సంగతి.... దేవుడే చెప్పాలి' అంది నవ్వుతూ. మనకి సీరియస్ అనిపించినవి ఈ శాంతకి యింత తేలికగా తోస్తుందేమిటి? అనిపించినా పైకేం అనలేదు. ఏమిటి! 'ఇంటిదాకా వస్తావా! దారిలోనే దిగిపోతావా?' అడిగింది శాంత.

"వద్దు తల్లీ. నేనా బ్రాడ్‌వేలోంచి జారుగంగాయాత్ర సాగించి చివరికా మురికిపేటవారి అభివందనల ఒత్తిడికి తట్టుకోలేను దారిలోదింపేయి." అన్నాను. శాంత నవ్వేస్తూ 'ఇన్నేళ్ళ నుంచి నాతో మసులుతూ కూడా కొంచెం కూడా మవ్వు మారలేదోమో. కోర్టులో న్యాయం, నిజం మాట్లాడనియ్యవని కదూ నీ బాధ" అంది.

'మరి లేకపోతే ఏమిటి! కేసులు పరిష్కరించడం అంటే నోరు మూసి శిక్షలు వడ్డించి పంపడమా? మరీ అన్యాయంగా వుంది.' అంటూనే కిటికిలోంచి చూశాను. ఇద్దరేసి చొప్పున ఎక్కిన సైకిళ్ళు దూసుకుని దాటిపోయాయి మా కారుని. ఆ చేదు చక్కెర కుర్రాడు తల ఎగరేసి పగలబడి నవ్వుతున్నాడు దేనికో' అడుగో నీ హీరో మధ్యన నీ కెందుకో యింత బెంగ, అంది నవ్వుతూ శాంత.

కారు మా యింటి ముందాగింది. దిగిపోతూన్న నన్ను చూసి కొన్నాళ్ళపాటు జరిగిపోతూన్న అన్యాయాలని గురించి రాయి లక్ష్మి. మళ్ళీ కోలుకుని నావెంట వద్దువుగాని అంది శాంత.

'మరే! న్యాయం గుడ్డిదన్నారేగాని యిప్పుడు చెవిటిది కూడా అని తెలిసింది కదా. బై అంటూ భారమైన మనస్సుతో ఇంట్లో అడుగెట్టాను. ఇన్ని కేసులు పట్టాలనో ఏదో రూలు వుంటే చస్తాడా పోలీసు మటుకు. నెల మొదట్లో పట్టకపోతే నెలాఖరులోనైనా పట్టాలికద 'అనే శాంత మాటల్లో అర్థం కాస్తో కూస్తో అర్థమైనా' 'మరీలేదంటేఅంటేమరి రెండుతగల్బండి అన్నట్టుంటే అదేం న్యాయం అనిపించుకుంటుంది.- నాకెప్పటికీ అర్థం కాదు.

## చట్రం-చిత్రం

నేను
రెండు పెగ్గుల ధైర్యాన్ని గుండెల్లో నింపి
ఆకాశం సాయంత్రాన్ని కలుసుకున్న చోట
ఉన్న బట్టలన్నీ విప్పేసి
సంధ్యారాగాన్ని ఒంటినిండా కప్పుకుని
అరుచుకుంటూ జనారణ్యం మధ్య—
నా మీద
నాలుగు ఆర్డినెన్సులూ
ఇంటి దానివి అయిదు ఆంక్షలూ
పక్కవాడివి పదిహేను శాసనాలూ
నడుం ఇరవై యంత్రాల పళ్ళ మధ్య—
కాను
కారిన జావని
చట్రంలో చిత్రాన్ని ::
నేను
అణచబడుతున్న స్ప్రింగుని.

—భైరవయ్య

